యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద



వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గీతం విద్యార్థులు



స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యువకులు, గ్రామస్తులు



చంద్రంపాలెం సచివాలయంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మధురవాడ: స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని, ఆయన ఆలోచనా విధానం సర్వ మానవాళికి ఆదర్శనీయమని పలువురు కొనియాడారు. ఆయన జయంతిని మధురవాడలోని పలు ప్రాంతాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. చంద్రంపాలెంలో వార్డు సచివాలయం కన్వీనర్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు జగ్గుపిళ్ల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, సీనియర్ నాయకులు పిళ్లా సూరిబాబు, పోతిన వెంకట రమణ, సచివాలయం కన్వీనర్లు నాగోతి శాంతి, నరేష్, నాయకులు పీస రామారావు, దుక్క వరం, పోతిన తాతబాబు సచివాలయ సెక్రటరీలు పాల్గొన్నారు.

పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

మధురవాడ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివేకానందనగర్‌లో స్వామి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి అధ్యక్ష, కార్యదర్శులు నాగోతి సూర్యప్రకాశరావు, తాతపూడి ప్రదీప్ కుమార్ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దివ్యాంగులు, పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. సంఘ కార్యవర్గ సభ్యులు జగన్‌మోహన్ రావు, బెల్లాపు పాపారావు, మోహన్‌రావు, పోలిశెట్టి నాగేశ్వరరావు, వరలక్ష్మి, ఆశాజ్యోతి, నాగేశ్వరరావు, ఆశా స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



వివేకానందుని విగ్రహం దిమ్మె చుట్టూ రాయించిన సూక్తులు

ఆనందపురం : జీవితంలో అన్నీ త్యజించి దేశ ఔన్నత్యం కోసం నిరంతరం శ్రమించిన స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శం కావాలని మేము సైతం సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కిరెడ్డి దేముడుబాబు, అధ్యక్షుడు జి.రమణ అన్నారు. మండలంలోని రామవరంలో గురువారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు పేదలకు పళ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

మండలంలోని వెల్లంకిలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. వృక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాకర సురేష్ మాట్లాడుతూ రామకృష్ణ మఠం స్థాపించి యువతకు దిశా నిర్దేశం చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా సంఘ సేవకుడు తమ్మిన నరసింగరావుని సత్కరించారు. మాదాబత్తుల బుజ్జి, బొద్దపు బంగారురాజు, సాడి పవన్, పిల్లి సాయి, రెడ్డి పూర్ణ ఉదయ్ పాల్గొన్నారు.

కొమ్మాది: స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా గీతం వర్సిటీలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా వివేకానంద విగ్రహం వద్ద రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ స్టూడెంట్ లైఫ్ డైరెక్టర్ డాక్టర్ సూరిబాబు నాయక్ తదితరులు నివాళులర్పించారు. దేశం కోసం చేసే ఏ చిన్న పనైనా ఆత్మ సంతృప్తి, విజయం లభిస్తాయనేది వివేకానందుని సందేశం అని పేర్కొన్నారు.

పద్మనాభం: మండల పరిషత్ కార్యాలయంలో స్వామి వివేకానందుడి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, ఇన్‌చార్జి ఎంపీడీవో పి.రాధ, గృహ నిర్మాణ శాఖ ఏఈ పద్మజ, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో వరలక్ష్మి, మండల పరిషత్, ఉపాధి హామీ పథకం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం

తగరపువలస: స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శవంతం కావాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వడ్డాది కృష్ణమోహన్ అన్నారు. గురువారం సంగివలస అనిట్స్‌లో నిర్వహించిన వివేకానందుని జయంతి, 39వ జాతీయ యువజనోత్సవాల సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విజయాలు సాధించడానికి సరైన సోపానాలు వేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ కె.శ్రీరామకృష్ణ మాట్లాడారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి బి.డి.నరసింగరావు, ఎ.సత్యఫణికుమారి, నెమలిపురి సత్యనారాయణ పాల్గొన్నారు.

వివేకానందుని చుట్టూ సూక్తులు

తగరపువలస: స్థానిక మెయిన్‌రోడ్డులోని స్వామి వివేకానంద విగ్రహం చుట్టూ గుంటూరు అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆయన సూక్తులు ప్రదర్శించారు. వివేకానందుని ఆలోచనలే తమ ట్రస్ట్ అభిమతమని, అందుకనే వాటిని శాశ్వతంగా పెయింట్ చేయించినట్టు ట్రస్ట్ ప్రతినిధి జోగ రామకృష్ణ తెలిపారు. వీటిని పలువురు ఆసక్తిగా చదువుకుంటున్నారు.



వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ రాంబాబు



దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేస్తున్న పౌర సంక్షేమ సంఘం నాయకులు



విద్యార్థికి పరీక్ష సామగ్రి అందజేస్తున్న ప్రతినిధులు



రిజిస్ట్రార్ కృష్ణమోహన్‌ను సత్కరిస్తున్న అనిట్స్ అధ్యాపకులు

ఫ్రెండ్స్ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం



పీఎం పాలెం తులసీనగర్ ఫ్రెండ్స్ వాకర్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు

పీఎం పాలెం: స్థానిక తులసీ నగర్ వాకర్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కేవీఎస్ బ్రహ్మాజీ ఎన్నికయ్యారు. తులసీనగర్ పార్కులోని డాక్టర్ గాదె రోశిరెడ్డి కళావేదిక వద్ద జరిగిన ఎన్నికల్లో వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షులుగా బి.సత్యనారాయణ, సీహెచ్ విశ్వేశ్వరరావు, కార్యదర్శిగా ఎ.శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా ఐజాక్ జాలీవాకర్ ఎన్నికై ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బ్రహ్మాజీ మాట్లాడుతూ వాకర్స్‌కు మెరుగైన సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు.

వనితా వాకర్స్ అధ్యక్షురాలిగా రాజేశ్వరి...

స్థానిక వనితా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలిగా దాసరి రాజేశ్వరి, కార్యదర్శిగా ప్రసన్నకుమారి, ఉపాధ్యక్షులుగా రాధారాణి, జ్యోతి, కమల, కోశాధికారిగా భ్రమరాంబ, సహాయ కార్యదర్శిగా అపర్ణ, సభ్యులుగా విజయలక్ష్మి, రత్నమాల, కె.లక్ష్మి, వకలక్ష్మి, మాధవి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గాదె రోశిరెడ్డి, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎస్‌పీ రవీంద్ర, డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ యు.శుభ తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభంలో 42,319 మంది ఓటర్లు

పద్మనాభం: మండలంలోని 45 పోలింగ్ స్టేషన్లలో 42,319 మంది ఓటర్లు ఉన్నట్టు తహసీల్దార్ ఎం.వి.ఎస్.లోకేశ్వరరావు తెలిపారు. వీరిలో పురుషులు 20,865 మంది, స్త్రీలు 21,452 మంది ఉన్నారన్నారు. 2022 నవంబర్ 9 నుంచి 2023 జనవరి 5 వరకు ఓటర్ల జాబితా సవరణ నిర్వహించినట్టు ఆయన గురువారం తెలిపారు.

క్లుప్తంగా

నాలుగు గ్రామాల్లో డ్రోన్ సర్వే



తునివలసలో డ్రోన్ సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది

పద్మనాభం: మండలంలో రెండో విడతలో నాలుగు గ్రామాల్లోని భూములకు డ్రోన్ ద్వారా రీ సర్వే చేపడుతున్నామని తహసీల్దార్ ఎం.వి.ఎస్.లోకేశ్వరరావు తెలిపారు. ఐనాడ, తునివలస, జానకీదేవిపురం, విజయరాంపురం గ్రామాల్లో ఈ సర్వే జరుగుతుందన్నారు. మొదటి విడతలో బుడ్డివలస, బుడ్డివలస - అగ్రహారం, చిన్నాపురం, తిమ్మాపురం గ్రామాల్లో రీ సర్వే పూర్తయ్యిందని తహసీల్దార్ తెలిపారు.

విద్యార్థులకు హిందీ సర్టిఫికెట్ల పంపిణీ



వివేకానందుని ఫొటోకు నివాళులర్పిస్తున్న ఆదర్శప్రేమీ మండలి విద్యార్థులు

తగరపువలస: భీమిలి ఆదర్శప్రేమీ మండలి ఆధ్వర్యంలో దక్షిణ భారత హిందీ ప్రచార సభ 2022 ఫిబ్రవరి, సెప్టెంబర్‌లో నిర్వహించిన హిందీ లోయర్, హయ్యర్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి గురువారం సర్టిఫికెట్లు అందించారు. మండలి భీమిలి గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు, అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివేకానందుని జయంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నెహ్రూ జీవీఎంసీ హైస్కూల్ ఉపాధ్యాయులు పి.శ్రీనివాస్, రాజేష్, కాసరపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మేకలు, గొర్రెలకు టీకాలు



ముద్దాడపేటలో గొర్రెలకు టీకాలు వేస్తున్న సిబ్బంది

తగరపువలస: భీమిలి మండలం దాకమర్రి పశువైద్యశాల పరిధిలో గత ఏడాది డిసెంబరు 26 నుంచి గురువారం వరకు 2294 గొర్రెలు, 400 మేకలకు పారుడు వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు వైద్యుడు ఆర్.శ్రీనివాస్ తెలిపారు. గురువారం బోడమెట్టపాలెం, ముద్దాడపేట గ్రామాల్లో 300 వంతున గొర్రెలకు టీకాలు వేశారు. రైతులంతా ఆస్పత్రి ద్వారా అందిస్తున్న టీకాలను సద్వినియోగం చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సహాయకులు ఎ.సరస్వతి, పాట్నూరు పైడిరాజు, గోపాలమిత్రలు రవి, చిన్నారావు పాల్గొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

భీమునిపట్నం: బీచ్‌రోడ్డులోని పైలాన్ పక్కన శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. విజేతలకు బహుమతులు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల వారు ఎ.శ్రీదేవి(7386956633), ఎం.గౌరి (70135 76546)ని సంప్రదించాలని సూచించారు.

మోదీ పాలనలో అభివృద్ధి శూన్యం

అల్లిపురం: మోదీ పాలనలో దేశం ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి ఆరోపించారు. సీపీఐ విశాఖ జిల్లా సమితి సమావేశం గురువారం జిల్లా కార్యవర్గ సభ్యుడు పి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జనవరి 17 నుంచి 30 వరకు జగనన్న ఇంటి లబ్ధిదారులను కలిసి అర్జీలపై సంతకాల సేకరణ, ఫిబ్రవరి 3న లబ్ధిదారులతో జిల్లా కేంద్రాల్లో సదస్సులు, ఫిబ్రవరి 22న విజయవాడలో రాష్ట్ర స్థాయి సదస్సు, జనవరి 23,24 తేదీల్లో ఆర్‌డీవో కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని తీర్మానించారు. సమావేశంలో ఏజే స్టాలిన్, ఎం.పైడిరాజు పాల్గొన్నారు.

వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

భీమునిపట్నం: భీమిలి ప్రభుత్వ ఆస్పత్రిలో అవసరమైన వసతుల కల్పనపై తమ సంస్థ ప్రత్యేక దృష్టి సారిస్తోందని చిప్పాడ దివీస్ లేబొరేటరీ సామాజిక బాధ్యత అధికారి ఈ.ఎస్.నాగరాజు అన్నారు. ఆస్పత్రిలో రూ.10.55 లక్షలతో ఎక్సరేప్లాంట్, ఆపరేషన్ థియేటర్లలో అవసరమైన సదుపాయాల కల్పన పనులతోపాటు, కొత్త ఆస్పత్రి భవనం పైకి వెళ్లడానికి నిర్మించనున్న అప్రోచ్‌రోడ్డు పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. సమీపంలోని మూడు మండలాలకు ఇది ప్రధాన ఆస్పత్రి కావడంతో ఇక్కడికి రోగులు ఎక్కువ మంది వస్తుంటారని దివీస్ ప్రతినిధులు పేర్కొన్నారు. వీరికోసం తమవంతు సహాయం అందిస్తున్నామని, ఇప్పటికే రోగుల కోసం పలు వసతులు కల్పించడంతోపాటు ఇటీవల కొత్త పోస్టుమార్టం గదిని నిర్మించామన్నారు. ప్రధాన వైద్యులు డి.సిద్ధార్థ మాట్లాడుతూ ఆస్పత్రి అభివృద్ధికి దివీస్ సంస్థ ఎంతో సహాయ, సహకారాలు అందిస్తుందని కొనియాడారు. ఇప్పుడు చేపట్టిన పనుల ద్వారా అందుబాటులోకి వచ్చే వసతులు రోగులకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. దివీస్ ప్రతినిధి తేజ, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



పనులకు శంకుస్థాపన చేస్తున్న వైద్యులు

మహా శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

మధురవాడ: మహా శివరాత్రి ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి దుప్పల వెంకటరమణకు ఏపీ బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ గొండి సీతారాం, మానం ఆంజనేయులు నగర్ అలయ ధర్మకర్త బొడ్డేపల్లి సురేష్ తదితరులు ఆహ్వానం పలికారు.

విశాఖ పర్యటనకు వచ్చిన ఆయనను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఇక్కడ నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు వివరించారు. మధురవాడ ఐటీ సెజ్ కూడలి మానం ఆంజనేయులు నగర్‌లోని శ్రీ లలితా త్రిపుర సుందర సమేత మహా కామేశ్వర స్వామి ఆలయంలో ఏటా మహా శివరాత్రి ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు న్యాయమూర్తి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.



హైకోర్టు జడ్జి వెంకటరమణకు ఆహ్వానం పలుకుతున్న డాక్టర్ సీతారాం, సురేష్ తదితరులు

సిరులతల్లికి సహస్ర తులసీదళార్చన

దాబాగార్డెన్స్: సహస్రాది తులసీ దళాల నడుమ సిరులతల్లి కనకమహాలక్ష్మి నేత్రపర్వంగా దర్శనమిచ్చారు. బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి ఆలయంలో గురువారం సహస్ర తులసిపూజను శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈవో కె. శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ఏఈవో వి. రాంబాబు, ధర్మకర్తల మండలి సభ్యులు, అలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



తులసీదళార్చనలో సిరులతల్లి

క్షణికావేశంతోనే ఆత్మహత్యలు

మహారాణిపేట: క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రపంచంలో ఆత్మహత్యలు పెరుగుతున్నాయని, వీటిని నిరోధించడానికి సూసైడ్ ప్రివెన్షన్ కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రముఖ మానసిక వైద్యుడు, ప్రవాస భారతీయుడు డాక్టర్ బుష్ కావూరు అన్నారు. గ్లోబల్ హెల్త్ కేర్ సమ్మిట్‌లో పాల్గొనడానికి వచ్చిన ఆయన గురువారం కేజీహెచ్ ఓపీ గేటు సమీపంలో ఉన్న వైద్యుల ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడారు. ఆత్మహత్య ఆలోచన ఉన్నవారితో మాట్లాడితే కొంత వరకు వీటిని నివారించవచ్చన్నారు. వర్జీనియాలో స్థిరపడ్డ డాక్టర్ బుష్ విశాఖలో పుట్టి, 1981లో ఆంధ్రా మెడికల్ కాలేజీలో వైద్యునిగా పని చేశారు. గత 30 సంవత్సరాలుగా అమెరికాలో పని చేస్తున్నట్లు తెలిపారు.



మానసిక వైద్యుడు డాక్టర్ బుష్ కావూరు

సంక్రాంతి సంబరాలకు ఆహ్వానం

తగరపువలస: చిట్టివలస ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ భోగి, సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించు వివిధ పోటీలకు ఆసక్తి కలిగిన వారికి ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నెల 14న భోగి సందర్భంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సత్యసాయి ఆలయం వద్ద రంగవల్లుల పోటీలు నిర్వహించనున్నారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు ఉట్టి కొట్టే పోటీలు నిర్వహిస్తారు. 15వ తేదీ సంక్రాంతి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు పిల్లలు, పెద్దలకు కుర్చీలాట, 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 7 గంటలకు 12 ఏళ్లలోపు బాలబాలికలకు ఫ్యాషన్ షో, వెస్ట్రన్స్ డ్యాన్స్ ప్రదర్శన ఉంటుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించనున్నారు. వివరాలకు 91827 96294, 99859 57499, 99492 28528లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు



నృత్య ప్రదర్శనలో విద్యార్థినులు



భోగిమంట వెలిగిస్తున్న దృశ్యం



సంబరాల్లో పాల్గొన్న మహిళలు, కార్పొరేటర్ లొడగల అప్పారావు

కొమ్మాది: జీవీఎంసీ 8వ వార్డు ఎండాడ ఎస్సీ కాలనీలో గురువారం రోటరీ వైజాగ్ మెట్రో మహిళ సాధికారత సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి రంగవల్లి పోటీలు ఘనంగా నిర్వహించారు. ఇక్కడ నిర్వహించిన ముగ్గులు పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, క్లబ్ కార్యదర్శి గాయత్రి, స్థానిక నాయకులు రామ్మోహన్, అల్లాడ ఉమామహేశ్వర రావు, బుజ్జి, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస: జీవీఎంసీ ఒకటో వార్డు బంగ్లామెట్టపై గురువారం సాయంత్రం మణికంఠ స్వీట్స్ అండ్ బేకరీ యాజమాన్యం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా భోగి, మకర సంక్రాంతి, కనుమ, ముక్కనుమల విశిష్టతను బంగ్లామెట్ట శివాలయం ప్రధాన అర్చకుడు దార్లపూడి కైలాసశర్మ బృందం వినిపించారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించగా హాజరైన పెద్దలు భోగిపళ్లు పోసి దీవించారు. అనంతరం పొంగళ్లు పొంగించి భోగిమంట వెలిగించారు. గంగిరెద్దులు, హరిదాసుల ఆశీర్వచనాలు అందించారు. శింగనబంద బృందం కోలాటం ప్రదర్శించారు. శాస్త్రీయ, జానపద నృత్యాల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, మాజీ కౌన్సిలర్ పిట్టా సురేష్, వుయ్ కేర్ యూ సొసైటీ ప్రతినిధి వెంపాడ శ్రీనివాసరెడ్డి, మాల్యాద్రి, బేకరీ యజమానులు ఆదిమూలం నాగరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో మూడు రోజుల సంబరాలు

పీఎం పాలెం: శిల్పారామంలో మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు జరుగుతాయని స్థానిక పరిపాలన అధికారి విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 14న భోగి పండగతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. శనివారం సాయత్రం 6 గంటలకు నగరానికి చెందిన ఆశ్రిత కూచిపూడి నాట్య నికేతన్ ఆధ్వర్యంలో శాస్త్రీయ జానపద నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యాలయం వారిచే కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన ఉంటుందని తెలిపారు. కనుమ పండగ సందర్భంగా సోమవారం సాయంత్రం 6 గంటలకు జ్యోష్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సాంస్కృతిక నృత్య ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

అధ్వాన సర్వీసు రోడ్డుతో అవస్థలు

ప్రధాన రోడ్డును పట్టించుకోని జాతీయ రహదారుల సంస్థ

ఆనందపురం : ఆనందపురం జంక్షన్‌కు కూతవేటు దూరంలో ఉన్న వేములవలస సర్వీసు రోడ్డుని పట్టించుకోకుండా వదిలి వేయడంతో వాహనదారుల సహనానికి పరీక్షగా మారింది. రోడ్డు విస్తరణలో భాగంగా ఆనందపురం జంక్షన్‌లో ఫ్లై ఓవర్ నిర్మించడంతో వేములవలస గ్రామం నుంచి పక్కనే ఉన్న శివారు గ్రామానికి గతంలో ఉన్న రహదారి మూసుకుపోయింది. దీనివల్ల ప్రధాన రహదారితో శివారు గ్రామానికి సంబంధం తెగిపోయింది. దీంతో ఆనందపురం జంక్షన్ నుంచి ఆరులేన్ల రహదారి పక్క నుంచి వేములవలస శివారు గ్రామం మీదుగా రాకపోకల కోసం ఐఎంఎఫ్‌ఎల్ గొడౌన్ (సాధుమఠం) వరకు సర్వీసు రోడ్డు ఏర్పాటు చేశారు. అయితే కేవలం రోడ్డు ఫార్మేషన్ చేసి వదిలి పెట్టేశారు. కానీ పూర్తి స్థాయిలో నిర్మించలేదు. దీని వల్ల ప్రస్తుతం ఆ రోడ్డు పై నడవడానికి వీలులేని పరిస్థితి నెలకొంది. గతంలో వేసిన గ్రావెల్ పూర్తిగా కొట్టుకుపోవడంతో ప్రస్తుతం రాళ్లు మొనతేలి ఉన్నాయి. వేములవలస నుంచి సర్వీసు రోడ్డులోకి ప్రవేశించడానికి ఆరులేన్ల రహదారి వద్ద అండర్‌పాత్ నిర్మించి అనుసంధానం చేశారు. అక్కడ కూడా రోడ్డుని అసంపూర్తిగా వదిలేశారు. అలాగే ఎత్తుగా ఉండి గోతులుమయంగా ఉంది. మరోవైపు ఆరులేన్ల రహదారికి సర్వీసు రోడ్డుని అనుసంధానించడానికి ఐఎంఎఫ్‌ఎల్ డిపో వద్ద చేపట్టిన పనులు అసంపూర్తిగా విడిచిపెట్టారు. దీనివల్ల అక్కడి రోడ్డులో ప్రవేశించడానికి వాహనదారులు అష్టకష్టాలు పడుతున్నారు. బంటుబిల్లి వారి కళ్లాలు, ఆనందపురం తదితర గ్రామాల నుంచి వచ్చే వాహనాలు ఆరులేన్ల రహదారికి చేరుకోవాలంటే సర్వీసు రోడ్డు పైనుంచే వెళ్లాలి. అయితే కళ్లాలు వద్ద సర్వీసు రోడ్డుకి అనుసంధానం చేసిన చోట కల్వర్టుని సక్రమంగా నిర్మించకపోవడంతో ఈ మార్గంలో రాకపోకలు నరక ప్రాయంగా మారాయి. ఐదేళ్ల నుంచి ఇదే పరిస్థితి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాహనచోదకులు వాపోతున్నారు. ఇప్పటికైనా సర్వీసు రోడ్డుని పూర్తి స్థాయిలో నిర్మించి వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.



ఆరులేన్ల రహదారి, సర్వీసు రోడ్డు కలిసే చోట అధ్వానంగా తేలిన రాళ్లు



అండర్‌పాత్‌కు అనుసంధానం చేసిన చోట కొట్టుకుపోయిన రహదారి

కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం



కబడ్డీ క్రీడాకారులతో ఎంపీపీ రాంబాబు తదితరులు

పద్మనాభం: క్రీడల్లో రాణిస్తే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని ఎంపీపీ కంటుబోతు రాంబాబు అన్నారు. సంక్రాంతి సందర్భంగా మండలంలోని మద్దిలో కేఆర్‌బీ యూత్ ఆధ్వర్యంలో మూడు రోజులు నిర్వహించనున్న కబడ్డీ టోర్నమెంట్‌ను గురువారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడారు. యువకులంతా చదువుతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆనందపురం, పద్మనాభం, భీమునిపట్నం, జామి మండలాలకు చెందిన 30 టీమ్‌లు తలపడనున్నాయి. మొదట కృష్ణాపురం, భీమసింగు టీమ్‌లు తలపడ్డాయి. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు బుగత సత్యనారాయణ పాల్గొన్నారు.